





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
EVENING EDITION
www.suryaa.com పేజీలు: 02
4PM

## పెరుగుతోన్న కరోనా కేసులు

భారత్‌లో మళ్లీ కరోనా విజృంభిస్తోంది. గడిచిన 24 గంటల్లో 412 కొత్త కేసులు నమోదయ్యాయి. కరోనాతో ముగ్గురు చనిపోయారు. దేశవ్యాప్తంగా 4 వేల 170 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి. తెలంగాణలో 55, ఏపీలో 29 యాక్టివ్ కేసులు ఉండగా, కర్ణాటకలో ముగ్గురు కరోనాతో మరణించారు. గత ఏడాది కాలంగా... కేసులు తగ్గుముఖం పట్టడంతో.. ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కానీ గత వారం నుండి, కేరళ యు ఇతర రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు నమోదు కావడమే కాకుండా, చాలా మంది మరణించారు, ప్రజలు మళ్లీ భయాందోళనలకు గురవుతున్నారు.



## రేపు సింగరేణి ఎన్నికలు

### ఓటెయ్యనున్న 39,773 మంది కార్మికులు

### అదే రోజు రాత్రి 7 గంటలకు కౌంటింగ్

సింగరేణి ఎన్నికలు కాక రేపుతున్నాయి. రేపు 7 వ సారి సింగరేణి ఎన్నికలు జరగనున్నాయి. గతంలో 3 సార్లు ఏఐటీయూసీ.. 2 సార్లు టీబీజీకేఎస్ ఒకసారి ఐఎన్టీయూసీ విజయం సాధించాయి.1998 లో చంద్రబాబు పాలనలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు శ్రీకారం చుట్టడం జరిగింది. కేసీఆర్ పాలనలో కార్మిక సంఘాల హక్కులపై నీలినీడలు కమ్ముకున్నాయి. రేవంత్ రెడ్డి సర్కార్‌లో తొలిసారిగా సింగరేణి ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాన పోటీలో ఏఐటీయూసీ వర్సెస్ టీబీజీకేఎస్ ఉన్నాయి. అధికారం అండతో దూకుడుగా ఐఎన్‌టీ యూసీ వ్యవహరిస్తోంది. ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం సింగరేణి ఎన్నికలు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి.కోర్టులో వేసిన పిటిషన్‌తో ఎన్నికలు జరుగుతాయా..? లేదా? అనే సందిగ్ధం చాన్నాళ్లు కొనసాగింది. హైకోర్టు తీర్పుతో తక్కువ సమయంలో పలు రకాల హామీలతో కార్మిక సంఘాలు తమ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.


## 276 మందితో ముంబైకి చేరుకున్న భారత విమానం

### మరో 25మంది ఫ్రాన్స్‌లోనే నిలిపివేత

ఎట్టకేలకు ఫ్రాన్స్ నిలిపివేసిన భారత విమానం ముంబై చేరుకుంది. మానవ అక్రమ రవాణా జరగుతుందన్న అనుమానంతో విమానాన్ని ఫ్రాన్స్ ఎయిర్‌పోర్ట్‌లో నిలిపివేశారు. 303 మందికిపైగా ప్రయాణికులతో దుబాయ్ నుంచి బయల్దేరిన ఆ విమానం ఇంధనం నింపుకునేందుకు ఫ్రాన్స్‌లోని పారిస్ దగ్గర్లోని వ్యాట్రీ విమానాశ్రయంలో గురువారం దిగింది. ఈ విమానంలోని ప్రయాణికుల్లో ఎక్కువ మంది భారతీయులే ఉన్నారు. నాలుగు రోజులపాటు విచారణ తర్వాత క్లియరెన్స్ లభించడంతో.. మంగళవారం వేకువ జామున ముంబై ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయ్యింది ఆ విమానం. ఉదయం 4గం. సమయంలో విమానం ముంబై ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంది. మొత్తం ప్రయాణికుల్లో.. 276 మంది స్వదేశానికి చేరారు. అయితే.. మరో 25 మంది ఫ్రాన్స్‌లోనే ఉండిపోయారు. ఇందులో 20 మంది పెద్దలు, ఐదుగురు మైనర్లు ఉన్నట్లు సమాచారం. వాళ్ల పౌరసత్వ గుర్తింపు తేలక పోవడంతోనే నిలిపివేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. వీళ్లను శరణార్థులుగా పరిగణిస్తామని.. ఫ్రాన్స్ అంతర్జాతీయ చట్టాల ప్రకారం వాళ్లను వెనక్కి పంపడం కుదరని చెబుతున్నారు. ఫ్రాన్స్ మీడియా చానెల్స్ కథనం ప్రకారం.. మొత్తం 303 భారతీయ ప్రయాణికుల్లో 11 మంది మైనర్లు ఎవరి




సాయం లేకుండానే ప్రయాణిస్తున్నట్లు అక్కడి అధికారులు గుర్తించారట. వీరిలో భారతీయ పౌరసత్వం గుర్తింపు ఉన్నవాళ్లను మాత్రమే వెనక్కి పంపినట్లు తెలుస్తోంది. వీరిని తరలిస్తున్న ఇద్దరు ప్రధాన నిందితుల్ని సైతం అక్కడి దర్యాప్తు ఏజెన్సీలు విచారిస్తున్నాయి. ఈ ఘటనపై అటు ఫ్రాన్స్.. ఇటు భారత అధికార వర్గాలు స్పష్టమైన ప్రకటన చేయాల్సి ఉంది. రొమేనియాకు చెందిన లెజెండ్ ఎయిర్‌లైన్స్ ఏ340 ఛార్టర్ విమానం 303 మంది ప్రయాణికులతో డిసెంబర్ 23వ తేదీన దుబాయ్ నుంచి నికరాగువాకు బయల్దేరింది. ఇంధనం కోసం ప్యారిస్‌కు 160 కిలోమీటర్ల దూరంలో ఉండే వ్యాట్రీ(Vatry) ఎయిర్‌పోర్ట్‌లో ఆగింది. అయితే అప్పటికే మనుషుల్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం అందడంతో.. ఫ్రాన్స్ పోలీసులు రంగంలోకి దిగారు. విమానాన్ని ఎయిర్‌పోర్టులోనే ఆపేసి.. ఇద్దరి వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని విచారించారు.



## లోక్ సభ ఎన్నికలకు బీజేపీ కసరత్తు..

### 28న తెలంగాణకు అమిత్‌షా

లోక్ సభ ఎన్నికలకు తెలంగాణ బీజేపీ కసరత్తు మొదలు పెట్టింది. టీబీజేపీ నేతలకు దిశానిర్దేశం చేసేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల 28న తెలంగాణకు వస్తున్నారు. తెలంగాణలో మెజారిటీ స్థానాల్లో గెలుస్తామని, ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి కొలువుతీరుతుందని కమలనాథులంటున్నారు. సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న వేళ తెలంగాణపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ చేసింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది సీట్లు గెలవడంతో పాటు ఓట్ షేర్ కూడా గణనీయంగా పెరగడంతో పార్టీ వర్గాల్లో జోష్ నెలకొంది. ఇదే దూకుడును పార్లమెంట్ ఎన్నికల్లోనూ కొనసాగించాలని యోచిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో 4 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఈసారి పదికి పైగా స్థానాలపై గురిపెట్టింది. ఇందులో భాగంగా ముందస్తుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. అభ్యర్థుల ఎంపికతో పాటు క్యాడర్‌కు మార్గ నిర్దేశం చేసేందుకు స్వయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రంగంలోకి దిగుతున్నారు.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్. తెలంగాణలో బీఆర్ఎస్ కథ ముగిసిందన్నారాయన. తెలంగాణ పర్యటనలో భాగంగా అమిత్ షా ఈ నెల 28న కొత్తగా ఎన్నికైన పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ కానున్నారు. అనంతరం బీజేఎల్పీ నేతపై ప్రకటన వెలువడే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.



## నేడు ప్రధాని మోదీతో సీఎం రేవంత్ భేటీ

### ఉప ముఖ్యమంత్రి భట్టి కూడా..

సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఈ రోజు ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోదీతో వారు సాయంత్రం 4 గంటలకు భేటీ కానున్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా ప్రధానిని సీఎం, డిప్యూటీ సీఎంలు కలవనుండటంతో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానితో భేటీ సందర్భంగా రాష్ట్ర అవసరాల గురించి విన్నవించడంతో పాటు అభివృద్ధి ప్రాజెక్టులు, నిధులు మంజూరు చేయాలని రేవంత్ కోరనున్నట్లు సమాచారం. ప్రాంతీయ వలయ రహదారి(ఆర్ఆర్ఆర్)తో పాటు ఇతర ప్రాజెక్టులకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై విన్నవిస్తారని తెలుస్తోంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం పలు సమస్యలు పెండింగులో ఉన్నాయి. కేంద్రం నుంచి ఈ ఏడాది గ్రాంట్ల కింద రూ.43 వేల కోట్లు వస్తాయని రాష్ట్ర బడ్జెట్‌లో అంచనా వేసినా ఇంతవరకు రూ.5 వేల కోట్ల వరకే వచ్చాయి. మిగతా నిధులను విడుదల చేయాల్సి ఉంది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి. ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలను సడలించి మరిన్ని రుణాలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశమివ్వాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్ర ప్రభుత్వ వాటా నిధులు ఈ ఏడాదికి సంబంధించినవి ఇంకా రావాల్సి ఉంది. వీటిని విడుదల చేయాలి' అని ముఖ్యమంత్రి కోరనున్నట్లు సమాచారం.



## హరిద్వార్‌లో ఇటుక బట్టీ గోడ కూలి

### ఆరుగురు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం

ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. మంగళ్‌వౌర్‌లోని లహబోలి గ్రామ సమీపంలోని మజ్రా మార్గ్‌లో ఉన్న ఇటుక బట్టీ గోడ కింద ఆరుగురు వ్యక్తులు మరణించగా, ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కొత్వాలి మంగళూరు పరిధిలోని లహబోలి గ్రామంలో శాన్వి బ్రిక్స్ ఫీల్డ్ పేరుతో ఇటుక బట్టీ ఉంది. ఉదయం 7 గంటల ప్రాంతంలో ఇక్కడ ప్రమాదం జరిగింది. 8 మంది కూలీలు కలిసి కూర్చుని చేతులు కడుక్కుంటున్నట్లు చెబుతున్నారు. పక్కనే ఉన్న ఇటుక గోడ ఒక్కసారిగా కూలిపోయింది. కూలీలంతా అందులో సమాధి అయ్యారు. ఇటుకలు మోస్తున్న కొన్ని జంతువులు కూడా చనిపోయాయి. జేసీబీ సహాయంతో శిథిలాలు తొలగించి కార్మికులను బయటకు తీశారు. అప్పటికే 5 మంది చనిపోయారు. ఒకరు ఆసుపత్రిలో మరణించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.

## జీరో టికెట్‌పై తనిఖీలు.. రంగంలోకి ఆర్టీసీ బృందాలు

కేపీహెచ్‌బీలో ఓ ప్రయాణికురాలు బస్సు ఎక్కారు. ఆధార్‌కార్డు చూపించి టికెట్ సంజీవరెడ్డినగర్ వరకూ ఇమ్మని కోరారు. కండక్టర్ కోఠి వరకూ జీరో టికెట్ ఇచ్చారు. అదేంటని ప్రశ్నిస్తే మీరేమీ డబ్బులు ఇవ్వలేదు కదా? అని కండక్టర్ అన్నాడు. మరొకరికి అలాగే టికెట్ జారీ చేసినట్టు తేలింది. ఎక్కువమందిని తీసుకెళ్తున్నట్టు చూపించడానికా అంటూ మహాలక్ష్ములు నిట్టూర్చారు. ఇలాంటి ఫిర్యాదులు గ్రేటర్‌జోన్ అధికారుల దృష్టికి వెళ్లాయి. యాజమాన్యం చర్యలకు సిద్ధమైంది. అయినా కండక్టర్లలో మార్పు రావడంలేదు.

18 లక్షల మంది ప్రయాణం..: అవే 2850 బస్సులు.. ప్రయాణికులు రెట్టింపు అయ్యారు. గతంలో 11లక్షల మంది ప్రయాణిస్తే.. ప్రస్తుతం ఆ సంఖ్య 18లక్షలకు చేరింది. ఉదయం, సాయంత్రం బస్సులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. సీట్లు 60శాతం మహిళలతో నిండిపోతున్నాయి. 43 సీట్ల మెట్రో ఎక్స్‌ప్రెస్, 45 సీట్ల ఆర్డినరీ బస్సుల్లో వందమంది వరకూ ప్రయాణిస్తున్నారు. ఎంత



పెరిగినా 2850 బస్సుల్లో 18లక్షల మంది ఎలా అవుతారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎక్కువమంది ప్రయాణికుల్ని తీసుకెళ్తే డ్రైవర్, కండక్టర్లకు యాజమాన్యం నజరానాలు ప్రకటించింది. అందుకే కొంతమంది జీరో టిక్కెట్లు జారీ చేసి లెక్కలు పెంచుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

తెలంగాణ ఆధార్,ఓటరు కార్డుంటేనే: ప్రభుత్వం మహాలక్ష్మి పేరిట గుర్తింపుకార్డు అందజేసే వరకూ ఆధార్, ఓటరు ఐడీకార్డును అనుమతిస్తున్నామని గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు. తెలంగాణేతర ఆధార్, ఓటరు ఐడీ కార్డు ఉంటే అనుమతించడం లేదనేది గుర్తించాలన్నారు.



## మినీ డ్రెస్‌లో అషురెడ్డి

తెలుగమ్మాయి, అందాల అషు రెడ్డి సోషల్ మీడియాలో ఎంత పాపులర్ అయిందో అందరికీ తెలిసిందే. డబ్ స్మాష్ తో జూనియర్ సమంతగా గుర్తింపు పొందిన అషు రెడ్డి నటిగా కూడా అవకాశాలు అందుకుంటోంది. తెలుగమ్మాయి, అందాల అషు రెడ్డి సోషల్ మీడియాలో ఎంత పాపులర్ అయిందో అందరికీ తెలిసిందే. డబ్ స్మాష్ తో జూనియర్ సమంతగా గుర్తింపు పొందిన అషు రెడ్డి నటిగా కూడా అవకాశాలు అందుకుంటోంది. బిగ్ బాస్ 3 తెలుగులో ఛాన్స్ కొట్టేసి తన క్రేజ్ ని మరింతగా పెంచుకుంది. ఇప్పుడు బుల్లితెరపై కూడా రాణిస్తోంది. ఇటీవల అషురెడ్డి సోషల్ మీడియాలో చేస్తున్న గ్లామర్ షో బోల్డ్ గా ఉంటోంది. ఒక వైపు రాహుల్ సిప్లిగంజ్ తో రొమాంటిక్ వ్యవహారం సాగిస్తోంది అని కూడా వార్తలు వస్తున్నాయి. అషు రెడ్డి తన ఇన్స్టాగ్రామ్ లో గ్లామర్ పిక్స్ తో పాటు డబ్ స్మాష్ వీడియోల్ని కూడా పోస్ట్ చేస్తూ ఉంటుంది. ఆ మధ్యన రాంగోపాల్ వర్మతో బోల్డ్ ఇంటర్వ్యూతో అషురెడ్డి మరింత పాపులర్ అయింది. సినిమాల్లో కూడా అషురెడ్డి కొన్ని చిత్రాల్లో మెరిసింది. అయితే ఆమెకు బలమైన పాత్రలు దక్కడం లేదు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ యువతని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా అషు రెడ్డి అంటే యువతకు గుర్తుకు వచ్చేది జూనియర్ సమంత అని. అలాగే యువతని పిచ్చెక్కించేలా థైస్ అందాలని ఎప్పుడూ ఎక్స్ పోజ్ చేస్తూ ఉంటుంది. అప్పుడప్పుడూ తన ఫ్యామిలీ ఫన్నీ వీడియోస్ ని కూడా అషు రెడ్డి షేర్ చేస్తూ ఉంటుంది.



## పాకిస్తాన్ లో భారీగా పెరిగిన కోడిగుడ్డు ధరలు..

పాకిస్తాన్ లో ప్రస్తుత పరిస్థితులు దారుణంగా మారాయి.. చాలా దయనీయంగా మారింది.. తినడానికి తిండి కూడా లేకుండా చాలా మంది ఆకలితో చనిపోతున్నారు.. ఆర్థిక సంక్షోభం కారణంగా నిత్యవసర వస్తువుల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. పౌష్టికాహారం కోసం ఒక్క గుడ్డును కొనాలన్నా భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. తాజాగా ఒక్క గుడ్డు ధర రూ.32కు చేరుకుంది. దీంతో, గుడ్డు కొనాలంటే అక్కడి జనాలు బేంబేలెత్తిపోతున్నారు. పాకిస్తాన్ లో నిత్యావసర వస్తువుల పై కూడా ధరలు పైపైకి చేరుతున్నాయి.. దాంతో అక్కడి జనాలు తిండి లేక ఆకలితో చనిపోతున్నారు.. పాక్ లో గుడ్డు ధరలను చూస్తే ఇటీవల భారీగా పెరిగాయి.. డజన్ గుడ్ల ధర ఏకంగా రూ.360కి చేరుకుంది. ఈ మేరకు పాకిస్తాన్ మీడియా కూడా గుడ్ల ధరలు పెరిగినట్టు నివేదికల్లో పేర్కొన్నాయి.



## నేడు ఢిల్లీకి గవర్నర్ తమిళిసై..


లోక్‌సభ ఎన్నికలపై దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. షెడ్యూల్ కంటే ముందే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని పలువురు రాజకీయ విశ్లేషకుల సమాచారం. దీంతో అన్ని పార్టీల నేతలు గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలపై అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఇప్పటికే దృష్టి సారించాయి. బీజేపీ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఈ నెల 28న రాష్ట్రానికి రానున్నారు. తెలంగాణలో బీజేపీ 10 సీట్లే లక్ష్యంగా పెట్టుకోగా.. దానికి తగ్గట్టుగానే నేతలకు అమిత్ షా దిశానిర్దేశం చేయనున్నారు. ఇదిలా ఉంటే.. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఓ ఆసక్తికర వార్త రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళిసై సౌందరరాజన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆమె సొంత రాష్ట్రం తమిళనాడు నుంచి పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



# పొట్టి డ్రెస్ లో కృతి శెట్టి ఫొటోషూట్

'ఉప్పెన' హీరోయిన్ కృతి శెట్టి ప్రస్తుతం కోలీవుడ్ లో సందడి చేస్తోంది. తెలుగులోనూ పెద్దగా ఆఫర్లు లేవు. దీంతో ఈ ముద్దుగుమ్మ తన అదృష్టాన్ని అక్కడ పరీక్షించుకుంటోంది. యంగ్ హీరోయిన్ కృతి శెట్టి 'ఉప్పెన' చిత్రంతో టాలీవుడ్ లో ఎంత సెన్సేషన్ క్రియేట్ చేసిందో తెలిసిందే. తొలిసినిమాతోనే బ్లాక్ బాస్టర్ హిట్ అందుకుంది. తన నటన, అందంతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టిన వెంటనే హ్యాట్రిక్ హిట్స్ ను అందుకుంది. ఆ తర్వాత తన ఎంచుకున్న సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో హ్యాట్రిక్ డిజాస్టర్లనూ తన ఖాతాలో వేసుకుంది. ఇలా టాలీవుడ్ పెద్దగా ఆఫర్లు కూడా దక్కించుకోలేకపోతోంది. ఏదేమైనా కోలీవుడ్ మాత్రం తెగ సందడి చేస్తోంది. వరుస ఛాన్స్ లో అక్కడి ఆడియెన్స్ కు బాగా దగ్గరవుతోంది. ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో మాత్రం తన అభిమానులకు టచ్ లో ఉంటోంది.ఈ సందర్భంగా వరుసగా తన నయా లుక్స్ తో నెట్టింట ప్రత్యక్షమవుతోంది. అదిరిపోయే అవుట్ ఫిట్లలో దర్శనమిస్తూ అభిమానులను మరింతగా ఆకట్టుకుంటోంది. మరోవైపు లేటెస్ట్ ఫ్యాషన్ నూ పరిచయం చేస్తూ వస్తోంది. ఈ క్రమంలో తాజాగా కృతి శెట్టి ఓ బ్రాండ్ ప్రమోషన్ కోసం ఫొటోషూట్ చేసింది. పొట్టి డ్రెస్ లో మతులు పోగొట్టింది. షోల్డర్ అందాలు, థైస్ షోతో యంగ్ బ్యూటీ చూపుతిప్పుకోకుండా చేసింది. మత్తెక్కించే ఫోజులతో మైమరిపించింది. ప్రస్తుతం ఆ పిక్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



### తెలంగాణ గ్రూప్-2 పరీక్ష నిర్వహణలో సందిగ్ధం..

# మళ్లీ వాయిదా?

తెలంగాణ గ్రూప్ 2 అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ పరీక్షలు ఈ సారైనా జరుగుతాయో లేదోనని సందిగ్ధంలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం గ్రూప్ 2 పరీక్షలు జనవరి 6, 7 తేదీల్లో నిర్వహిస్తామంటూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) రెండు నెలల క్రితమే ప్రకటించింది. తాజాగా గ్రూప్- 2 పరీక్ష మళ్లీ వాయిదా పడినట్లు సమాచారం అందుతోంది. వాస్తవానికి ఈ ఏడాది నవంబర్ 2, 3 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు టీఎస్పీయస్సీ తేదీలు ప్రకటించినప్పటికీ పరీక్షల సన్నద్ధతకు మరింత సమయం ఇవ్వాలంటూ అభ్యర్థులు విజ్ఞప్తి చేసుకున్నారు. ఇంతలో ఎన్నికల షెడ్యూల్ వెలువడటం, పోలీసులు ఎన్నికల విధుల్లో ఉండటంతో 2024 జనవరిలో పరీక్షలు నిర్వహిస్తామని కమిషన్ ప్రకటించింది. అయితే మరో 10 రోజుల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిసన్ పరీక్షల ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. పైగా ఇప్పటికే టీఎస్పీఎస్సీ చైర్మన్ సహా ఐదుగురు సభ్యులు రాజీనామా చేశారు. ఈ రాజీనామా లేఖలన్నీ గవర్నర్ కార్యాలయానికి పంపారు. అయితే రాజీనామాలు పంపి వారం దాటినా గవర్నర్ కార్యాలయం నుంచి వాటిని ఆమోదిస్తున్నట్లుగానీ.. తిరస్కరిస్తున్నట్లుగానీ ఎలాంటి సమాచారం అందలేదు. వారి రాజీనామాలను గవర్నర్ ఆమోదిస్తే తప్ప కొత్తగా చైర్మన్‌ను, సభ్యులను నియమించే అవకాశం లేదని అంటున్నారు. పరీక్షల నిర్వహణ, నియామకాలకు సంబంధించిన అంశాల్లో చైర్మన్, సభ్యులు కీలకం. వారి నియామకాలు పూర్తయితే తప్ప గ్రూప్ 2 పరీక్షకు మార్గం సుగమమంకాదు. దీంతో జనవరిలో జరగాల్సిన గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ కష్టమేనని సమాచారం. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో 783 గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి గతేడాది డిసెంబర్‌లో టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. దాదాపు 5 లక్షల 50 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్ 2 అర్హత పరీక్షలను ఈ ఏడాది ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్వహించనున్నట్లు కమిషన్ తొలుత ప్రకటించగా.. ఆ తర్వాత ఈ తేదీలను నవంబర్ 2, 3 తేదీలకు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత మళ్లీ జనవరి 6, 7 తేదీలకు వాయాదా పడింది. ఇప్పుడు మళ్లీ వాయిదా పడే అవకాశం కనిపించడంతో గ్రూప్ -2 ఎగ్జామ్ డేట్ రీ షెడ్యూల్ చేస్తారా లేక కొత్త పోస్టులను చేర్చి రీ వైజ్డ్ నోటిఫికేషన్ ఇస్తారా అనేదానిపై కమిషన్ క్లారిటీ ఇవ్వలేదు.

## అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్టకు ప్రభాస్ కు ఆహ్వానం



€సలార్ తో బ్లాక్ బస్టర్ హిట్ ఖాతాలో వేసుకున్నాడు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్. డిసెంబర్ 22న విడుదలైన ఈ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సెన్సేషన్ సృష్టిస్తోంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రభాస్ నటించిన ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కు అన్ని వర్గాల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. ముఖ్యంగా ఇందులో ప్రభాస్ మాస్ నటవిశ్వరూపం చూసి ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్. ఇన్నాళ్లకు తమ అభిమాన హీరో ఖాతాలో మరో హిట్ పడడంతో ఖుషి అవుతున్నారు. ప్రస్తుతం ఈ బాక్సాఫీస్ వద్ద సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఇదిలా ఉంటే.. తాజాగా యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కు ఆహ్వానం అందింది. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో వచ్చే నెల 22న జరిగే రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ప్రభాస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆయనతోపాటు.. బాలీవుడ్ స్టార్స్ రణబీర్ కపూర్, అలియా భట్, అజయ్ దేవ్ గణ్, సన్నీ డియోల్, యశ్ సహా మిగిలిన బాలీవుడ్ తారలకు ఆహ్వానాలు అందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యలో నిర్మించిన రాముడి ఆలయంలో వచ్చే నెల 22న రాముడి ప్రాణ ప్రతిష్ట చేయాలని నిర్ణయంచారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించాలని భావిస్తుంది కేంద్రం. దేశ వ్యాప్తంగా పండగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించింది కేంద్రం. ఈ ఆలయ ప్రారంభోత్సవానికి పలు రంగాలకు చెందిన ప్రముఖులను, నాయకులను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. మొత్తం రెండు వేల మందికి ఆలయ ట్రస్టు బోర్డు అధికారికంగా ఆహ్వానాలు పంపినట్లు సమాచారం.

## నడి సంద్రంలో తండేల్ షూటింగ్..



ఇటీవలే 'ధూత' వెబ్ సిరీస్ తో ఓటీటీలోకి అడుగుపెట్టాడు యువసామ్రాట్ నాగ చైతన్య. సస్పెన్స్ థ్రిల్లింగ్ నేపథ్యంలో వచ్చిన ఈ సిరీస్ లో చైతూ మొదటిసారిగా జర్నలిస్ట్ పాత్రలో కనిపించారు. ఇందులో చైతూ నటనకు ప్రశంసలు వస్తున్నాయి. దీంతో ఇప్పుడు చైతూ ఫుల్ జోష్ లో ఉన్నాడు. ప్రస్తుతం తండేల్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రానికి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. చైతూ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న ఇదే కావడం విశేషం. ఈ చిత్రం కోసం చైతూ తన లుక్ పూర్తిగా మార్చేసి రగ్గడ్ లుక్ లోకి మారిపోయిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ నుంచి లీకైన చైతన్య ఫోటో చూస్తే.. ఇందులో చైతూ ఊరమాస్ అవతారంలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. మత్స్యకారుల జీవిత కథల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ నుంచి ఓ సాలిడ్ అప్డేట్ అందించారు. కొన్ని నెలలుగా ఈ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ప్రస్తుతం ఈ మూవీ కొత్త షెడ్యూల్ సముద్రం మధ్యలో జరగనుందని చిత్రయూనిట్ ప్రకటించింది.



### ట్రాఫిక్ జామ్‌ను తప్పించుకునేందుకు

# నదిలో డ్రైవింగ్..

వరుస సెలవులతో ఉత్తరాది రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌లో పర్యాటకుల రద్దీ విపరీతంగా పెరిగింది. దీంతో పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఈ ట్రాఫిక్ నుంచి తప్పించుకునేందుకు కొందరు పర్యాటకులు రోడ్డు మార్గాన్ని వదిలి ఏకంగా నదిలో నుంచి ప్రయాణించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని లహోల్ వ్యాలీలో గల చంద్రా నదిలో నుంచి కొందరు ప్రయాణికులు సోమవారం సాయంత్రం థార్ ఎస్‌యూవీలో ప్రయాణించారు. అదృష్టవశాత్తూ ఆ సమయంలో నదిలో నీటి మట్టం తక్కువగా ఉండటంతో వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. అయితే, పర్యాటకుల తీరుపై స్థానికుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. దీంతో స్పందించిన పోలీసులు ఆ వాహనానికి చలానా వేశారు. దీనిపై స్థానిక ఎస్పీ మాట్లాడుతూ.. "చంద్రా నదిలో థార్ వాహనాన్ని డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లిన ఘటన మా దృష్టికి వచ్చింది. సదరు వాహనంపై చర్యలు తీసుకున్నాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తాం. నదీ ప్రాంతంలో పోలీసు సిబ్బందిని మోహరించాం" అని వెల్లడించారు.




### నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం..

# ప్రారంభించనున్న సీఎం జగన్!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలను మంగళవారం గుంటూరు జిల్లాలోని నల్లపాడు వద్ద ఉన్న లయోలా పబ్లిక్ స్కూల్లో సీఎం వైఎస్ జగన్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47 రోజుల పాటు జరిగే క్రీడా సంబరంలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ ఆటలు ఉంటాయి. ఇప్పటికే రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. కోటి 22 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. క్రీడాకారులు 34.19 లక్షలు కాగా.. ప్రేక్షకులు 88.66 లక్షల మంది. నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలలో బహుమతులు ఉంటాయి. బహుమతుల కోసం 12 కోట్ల రూపాయలకు పైగా నగదు ప్రభుత్వం వెచ్చించనుంది. జీవన శైలిని ప్రోత్సహించడం, ప్రతిభను గుర్తించటం, జాతీయ-అంతర్జాతీయ వేదికలపై పోటీ పడేలా తీర్చిదిద్దడం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు జరగనున్నాయి.



# గ్రావెల్ మాఫియాకు వ్యతిరేకంగా ధూళిపాళ్ల పాదయాత్ర

గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గంలో గ్రావెల్ మాఫియా ధనదాహానికి 700 ఎకరాలకు పైగా పండ్ల తోటలు కనుమరుగయ్యాయని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. అక్రమ మట్టి తవ్వకాలను నిరసిస్తూ ఆయన రెండు రోజుల పాదయాత్రను చేపట్టారు. చేబ్రోలు మండలం శ్రీరంగపురం శివారు నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఏడు గ్రామాల పరిధిలోని క్వారీలను పరిశీలిస్తూ పాదయాత్ర కొనసాగనుంది. స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లోనే గ్రావెల్ తవ్వకాలు అడ్డగోలుగా జరుగుతున్నాయని ధూళిపాళ్ల విమర్శించారు. గత నాలుగేళ్లుగా రూ.2100కోట్ల విలువైన తవ్వకాలు చేపట్టారని ఆయన అన్నారు.